

ఏకలవ్య కాలనీ అభివృద్ధి చేస్తాం : మంత్రి

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 13 పరిధిలో ఉన్న ఏకలవ్య కాలనీలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం వార్డు పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలనీలో ఉన్న వివిధ సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వాటర్ ట్యాంక్ నిర్మించాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేయాలని, ఐమాస్ట్ లైట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి పైప్ లైన్ ను పగలగొడుతున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.సీసీ రోడ్డు నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు ఉన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్

1 శనివారం 8 ఏప్రిల్ 2023

ఘనంగా 'గుడ్ ఫ్రైడే'

నవతెలంగాణ - మిడ్జిల్

ఏసుక్రీస్తు మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని పాస్టర్లు కే జాను సువార్త రాజు దేవదాస్ నాయుడు అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో పాటు వాడియాల, మున్ననూరు, దోనూరు, వెలుగుముల చిలువేరు ,మల్లాపూర్ ,గ్రామాలలో చర్చిలలో ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పాస్టర్లు , పరిమళ రాజు, వెంకటయ్య, జానకమ్మ, సంపత్ కుమార్, వజ్రమ్మ ,శోభారాణి, రాజమణి, ఫర్హాన్ రాజ్, గ్లోరీ, గ్రేసు, రుతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతలో ..
కొనగట్టుపల్లి ముందజ

- గట్టు అంచున ఉన్న కొనగట్టుపల్లి
- 100శాతం సామాజిక భద్రతలో గ్రామం
- జాతీయ అవార్డు కైవసం

చుట్టు కొండలు, పచ్చని ప్రకృతి మధ్య గట్టు అంచున ఉంది కొనగట్టుపల్లి గ్రామం. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లా ,హన్వాడ మండల కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం వంద శాతం సామాజిక భద్రతను సాధించి జాతీయ స్థాయి అవార్డును సొంతం చేసుకుంది.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

హన్వాడ మండలం గట్టు అంచున ఉంది కొనగట్టుపల్లి గ్రామం. 1665 మంది జనాభా ఉన్న ఈ గ్రామంలో 421 కుటుంబాలు ఉన్నాయి. తెలంగాణ వచ్చేవరకు గ్రామంలో నిరక్షరాస్యత, పేదరికం ,సామాజిక అంశాల పట్ల అవగాహన లేకపోవటం, బాలికలలో రక్తహీనత, పిల్లలలో పౌష్టికాహార లోపం, నిరుద్యోగం,యువతకు ఉపాధి లేకపోవడం వంటి ఎన్నో సామాజిక రుగ్మతలను ఎదుర్కొంది. వీటన్నిటిని అధిగమించేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ మానస ఆధ్వర్యంలో గడచిన 4 ఏళ్లలో వార్డ్ కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ ప్రజల భాగస్వామ్యంతో సమ్మిళిత అభివృద్ధిని సాధించేందుకు పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. వంద శాతం సామాజిక భద్రత సాధించేందుకు పక్కాగా ప్రణాళిక రూపొందించుకోవడమే కాకుండా, గ్రామ సభల ద్వారా ప్రజలలో ముందుగా సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.గ్రామ అభివృద్ధికి వివిధ కమిటీల ఏర్పాటు,ప్రతినెలా పౌర హక్కుల దినం నిర్వహణ , పిల్లలు,మహిళలు,గర్భిణీ స్త్రీలు,యుక్త వయసు బాలికలకు పౌష్టికాహార పంపిణీ,ఆయూష్మాన్ భారత్ కింద ఆరోగ్య



కార్డులు,ప్రాథమిక విద్య,ఉపాధి కల్పన వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. ప్రజలకు సామాజిక భద్రతను కల్పించడంలో కొనగట్టుపల్లి మహబూబ్ నగర్ జిల్లాలోనే కాకుండా,రాష్ట్రంలోనే ప్రత్యేకతను చాటుకుని "వంద శాతం సామాజిక భద్రత సాధించిన గ్రామ యంత్రాంగాన్ని మార్చి31 ,2023 న హైదరాబాద్ లో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావుల చేతుల మీదుగా ముందుగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. ,ఏప్రిల్ 7 న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రం(8) అవార్డులు సొంతం చేసుకోగా, వందశాతం సామాజిక భద్రతను సాధించిన గ్రామ పంచాయతీ గా కొనగట్టు పల్లి మొదటి స్థానాన్ని చేజిక్కించుకుంది. ప్రస్తుతం కొనగట్టు పల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, 2 అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ తో పాటు, రహదారులు, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కులు ఇలా అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయి.గ్రామ జనాభాలో 162 మందికి ఆసరా పింఛన్లు, 9 మంది వికలాంగులను సదరంలో నమోదు చేయించారు.1340 మంది ఆయుష్మాన్, ఆరోగ్యశ్రీ కింద నమోదు ,144 మంది మహిళలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార పంపిణీ, ఉపాధి హామీ పథకం కింద 248 మందికి ఉపాధి కల్పించారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కింద గ్రామంలో సుమారు 50 లక్షలు రూపాయల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చిన నిధులను ఖర్చు చేశారు.







వంద శాతం సామాజిక భద్రత సాధించాం



" కొనగట్టుపల్లి గ్రామ పంచాయతీకి వంద శాతం సామాజిక భద్రత సాధించిన గ్రామ పంచాయతిగా అవార్డు రావటం సంతోషం. గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ సహకారం, అందరి సమిష్టి కృషితో కొనగట్టుపల్లి గ్రామపంచాయతీకి జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు సాధించి పెట్టింది."

-ధనుంజయ గౌడ్, ఎంపీడీవో హన్వాడ

జాతీయస్థాయిలో అవార్డు సాధించడం గర్వ కారణం



" హన్వాడ మండలం కొనగట్టు పల్లి గ్రామ పంచాయతీ వంద శాతం సామాజిక భద్రత సాధించిన గ్రామ పంచాయతీ గా జాతీయస్థాయిలో అవార్డు సాధించడం గర్వ కారణంగా ఉంది. ఇందుకు గాను గ్రామ స్థాయి సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి మొదలుకొని మండల స్థాయి ప్రజా ప్రతినిధులు,అధికారులు,జిల్లా స్థాయి అధికారులందరికి అభినందనలు.

- డా.వి.శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి

కృషి చేసిన వారందరిని అభినందనలు



" కొనగట్టుపల్లి గ్రామ పంచాయతీకి జాతీయస్థాయి అవార్డు రావడం చాలా సంతోషం. ఈ అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులు ,ప్రజా ప్రతినిధులు అందరికీ ఈ అవార్డు దక్కుతుంది. మహ బూబ్నగర్ జిల్లాకు గతంలో కూడా జాతీయ స్థాయిలో జాతీయ అవార్డు రావడం ,ఈ సంవత్సరం కూడా అవార్డు రావడం, వరుసగా అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు కృషి చేసిన వారందరిని అభినందిస్తున్నాను. తక్కిన గ్రామ పంచాయతీలు కూడా కొనగట్టుపల్లి గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కోరుతున్నాను."

- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

అందరూ కలిసి పనిచేశాం



"జాతీయ స్థాయిలో కొనగట్టుపల్లి గ్రామ పంచాయతీకి అవార్డు రావడం చాలా సంతోషం. మా గ్రామానికి జాతీయ స్థాయి అవార్డు రావడం ,హన్వాడ మండల జెడ్పీటీసీ నేనుండటం చాలా సంతోషి స్తున్నాను. అందరూ కలిసి పనిచేయడం వల్లనే ఈ అవార్డు వచ్చింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ప్రోత్సాహం, సహకారంతో, అలాగే మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది"

- విజయనిర్మల, జడ్పీటీసీ, హన్వాడ

అందరికీ దరఖాస్తు చేయించి ఇప్పించాం



"గ్రామ ప్రజలు, పై అధికారుల సహకారంతో. ఈ అవార్డు వచ్చింది. ముఖ్యంగా గ్రామంలో ఆసరా పెన్షన్లు, సదరం ధ్రువపత్రాలు లేని వారికి కూడా అందరికీ దరఖాస్తు చేయించి ఇప్పించాం. అంతేకాక అంగన్వాడి ,పాఠశాల ఇతర సేవలు అన్నిటిని గ్రామస్తులకు అందేలా చూడడం, గ్రామస్తుల సహకారం, పై అధికారులు, ప్రజాప్రతినిధుల తోడ్పాటు అవార్డుకు రావడానికి తోడ్పాటు అందించాయి"

- శ్రీనివాస్,
పంచాయతీ కార్యదర్శి,కొనకట్టుపల్లి

టీం వర్క్ చేశాం



"మాకొనగట్టుపల్లి గ్రామానికి జాతీయస్థాయి అవార్డు రావడం చాలా సంతోషం. నేను కొనగట్టుపల్లి గ్రామానికి సర్పంచ్ గా ఉండడం నా జన్మ ధన్యమైంది .అందరం కలిసికట్టుగా టీం వర్క్ చేయడం వల్లనే ఇది సాధ్యమైంది. మండల, జిల్లా స్థాయి అధికారుల తోడ్పాటు, గ్రామానికి వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగపడేలా చేసాము జాతీయ స్థాయి అవార్డు వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు"

- మానస, కొనగట్టుపల్లి గ్రామ సర్పంచ్

కలెక్టర్ అందరి సహకారంతో అవార్డును సాధించాం"



"మా మండలానికి జాతీయ స్థాయి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. కొనగట్టుపల్లి జాతీయ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం చాలా గొప్ప విషయం. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ సహకారంతో, అలాగే స్థానిక సర్పంచ్ ,పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, ఎంపీవో, జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా కలెక్టర్ అందరి సహకారంతో అవార్డును సాధించాం"

- బాలరాజు ఎంపీపీ హన్వాడ

ఐక్య ఉద్యమాల సారథి బీటీఆర్

- సీఐటీయూ సీనియర్ నాయకులు ఆర్ రాం రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశంలో సిఐటియు వ్యవస్థాపక కార్మిక నాయకులు ఐక్య ఉద్యమాల సారథి భేటీ రణదీవే అని సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రాం రెడ్డి అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో అడ్డాకల్,మూసాపేట్ మండల కేంద్రాలలో బీటీరణదీవే 33వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకులు ఆర్. రాంరెడ్డి మాట్లాడుతూ సీఐటీయూ వ్యవస్థాపకుడు,కార్మిక ఉద్యమ నేత పోరాట యోధుడు బీటీ రణదివే రైల్వే కార్మికుల ఐక్య పోరాటాలు చేశారన్నారు. తన జీవితాంతం కార్మికుల శ్రేయస్సు కోసం, దళితుల అంటరానితనం అణచివేతకు వ్యతిరేకంగా కూడా అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. కార్మిక చట్టాలు సాధించి కార్మికులు అనుభవిస్తున్నారంటే బీటీ రణదీవే కారణమన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులకు తీవ్రమైన నష్టం చేశారన్నారు. కనీస వేతనం 26 వేలు సాధించడం, ఎనిమిది గంటల పని దినం అమలు చేయడం, కోల్పోయిన కార్మిక చట్టాలు,హక్కులు తిరిగి పునరుద్ధరించాలని అన్ని రకాల సౌకర్యాలు సాధించడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి.కురుమూర్తి,అడ్డాకుల మండల హమాలి కార్మిక నాయకులు పౌల్,ఎం. బాలయ్య, ఎం.రాములు ,డి.నాగన్న,ె క.బాలయ్య,టి.బార్ మూసాపేట్ మండల నాయకులు వెంకట్రాములు, నాగన్న,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా వీరశైవ జంగమ అర్చక సమాజం నూతన కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు జిల్లా వీరశైవ జంగమ అర్చక సమాజం నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాతూరు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా కన్మనూర్ గ్రామానికి చెందిన సురేష్ కుమార్ స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఆలంపల్లి మల్లేష్ స్వామి, కోశాధికారిగా పరమేష్ స్వామి, ఉపాధ్యక్షులుగా గణాచారి పవన్ కుమార్ స్వామి, గౌరవ అధ్యక్షులు కొల్లూరు నందీశ్వర్ స్వామి,లోకిరేవు వీరన్న,గౌరవ సలహాదారులుగా గోపన్ పల్లి సురేష్ స్వామిని ఎన్నుకోవడం జరిగింది.ఆగమ సలహా దారులుగా మిఠాయి విజయ్ స్వామి,జగదీష్ స్వామిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్వేశ్వర్ స్వామి, టాంకర వినోద్ స్వామి, పండితారాధ్య రాము స్వామి, శివరాజ్ స్వామి, అరుణ్ స్వామి, రవి, లడ్డు స్వామి, తదితరలు జిల్లా జంగమ అర్చకులు పాల్గొన్నారు.

అందరూ సమిష్టి కృషితో పనిచేయాలి

మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో కలిసి పనిచేసే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిడ్జిల్ మండల కేంద్రంలో ముస్లింలకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వాలు కులాల పేరుతో మతాల పేరుతో విధ్వంసాలు రెచ్చగొడుతూ అమాయక ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సమానంగా చూస్తుందని మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. అనంతరం ముస్లింలతో కలిసి సంపత్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, నాయకులు మల్లికార్జున రెడ్డి ,పర్వతాలు, జహీర్, ఉస్మాన్ ,జాంగిర్, హకీమ్ పాష, లక్ష్మారెడ్డి, ఎస్సార్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో లౌకిక వ్యవస్థ విధ్వంసం : సీపీఐ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



నరేంద్ర మోడీ పాలనలో దేశం సమైక్యత సమగ్రత లౌకిక వ్యవస్థ విధ్వంసమౌతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ మహబూబ్ నగర్ నియోజకవర్గ విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుంచి మే 14 వరకు సీపీఐ ప్రజా ఫోర్ పాదయాత్ర పై చర్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకి ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా తెలంగాణలో మోడీ ఏ రకంగా పర్యటనలు చేస్తారని నిలదీశారు. మోడీ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదన కారుచౌకగా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పుతో దేశా ఆర్థిక నేరగాలతో చెలిమి చేస్తూ దేశం కోసం ప్రశ్నిస్తున్న గొంతుకలపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆరోపించారు.నయా దేశభక్తితో ఆర్ఎస్ఎస్ ఎజెండాను బలవంతంగా రాజకీయ పాలన రంగాల్లో చొపిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, రాజ్యాంగం లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు నుంచి మే 15 వరకు దేశవ్యాప్తంగా ప్రజాపోరు పాదయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం కౌన్సిల్ సభ్యులుగా మాకం రామ్మోహన్, యస్.శంకర్ నాయక్, ప్రసాద్, కోటకద్ర నరసింహ బి.ఆర్. విల్సన్, భాష, టీ.నరసింహ, పాషా ,5 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. . ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్, మాజీ జిల్లా కార్యదర్శి బి. పరమేశ్వర్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి మాకం రామ్మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల్ రెడ్డి, శంకర్ నాయక్ కోటకదిరా నరసింహ, సి. రాజు, గోవర్ధన్ భాగ్యమ్మ చెన్నమ్మ ,శ్రీను, భీమయ్య, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేరుకులస్తుల సేవలు మరువలేనివి : మంత్రి



మహబూబ్ నగర్ : దుస్తులను కుట్టి మానవ సమాజాన్ని సుందరంగా తీర్చిదిద్దిన మేరు (దర్జీల) సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం కమ్యూనిటీ పాలిటెక్నికల్ కళాశాల దగ్గర భవ నానికి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వందేళ్లలో మేరు కులస్తుల కోసం కనీసం ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని ఆలోచన గత పాలకులకు రాలేదన్నారు. మేరుల కోసం ఓ భవనాన్ని ఏర్పాటు చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మనిషికి నాగరికత నేర్పింది దర్జీలే అన్నారు. టెక్నాలజీ పెరిగి బహుళ జాతి కంపెనీల వల్ల దర్జీలకు ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు వచ్చాయన్నారు. ప్రతి రాజకీయ నాయకునికి కూడా దుస్తులు కుట్టినా... మేరు సంఘానికి కనీసం కమ్యూనిటీ భవనం కూడా నిర్మించాలనే ఆలోచనే వారు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మేరు కులస్తులు అభివృద్ధిలోకి రావాలన్నారు. మహబూబ్ నగర్‌లో ఈఏడాదిలో పెద్ద పరిశ్రమలు రాబోతున్నాయని ఫలితంగా వేలాదిమందికి నేరుగా ఉద్యోగాలు, కిరాణా, పాల వ్యాపారులు, దర్జీలు,ఇతర వృత్తి కులాల వారికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మీ దేవి యాదగిరి, అనంత రెడ్డి, మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు కీర్తి నరేందర్, ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాసులు, కోశాధికారి ఆదిమూలం వివేకానంద్, కార్యనిర్వాహక కార్యదర్శి తాడూరి సంతోష్ కుమార్, డా. శ్రీనివాసులు, కొత్తపల్లి రాజు, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : పట్టణం మరింత అద్భుతంగా రూపుదిద్దుకోవాలని, ఆంజనేయుని దివ్యాశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం తెల్లవారుజామున స్థానిక పాలకొండలో జరిగిన అభయాంజనేయ స్వామి రథోత్సవంలో భాగంగా... దేవాలయంలో ఘనంగా పూజల నిర్వహించారు. హోమం, హారతి, స్వామి వారి ఊయల సేవ అనంతరం ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. పుర వీధుల గుండా సాగిన రథోత్సవంలో పాల్గొన్నారు. బాణసంచా వెలుగులతో రథోత్సవం కన్నులపండుగగా సాగింది. స్థానికులతో కలిసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న పాలకొండ అభయాంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరుగుతోందని తెలిపారు. ప్రజలంతా తెల్లవారుజామునే రథోత్సవానికి పెద్ద ఎత్తున హాజరయ్యారన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు మన పండుగలు నిదర్శనంగా నిలుస్తున్నాయని మంత్రి తెలిపారు. ఒకప్పుడు పాలకొండ అంటే ఎవరికీ తెలియదు. ఓ మారుమూల గ్రామంగా ఉండేదని ఇప్పుడు చెంతనే జాతీయ రహదారి, సమీపంలోనే బైపాస్, వీరి పరిధిలోనే కలెక్టరేట్ నిర్మాణంతో ఎంతో డిమాండ్ ఏర్పడిందన్నారు.ఒకప్పుడు ఎంతో వెనకబడి, మారుమూల గ్రామంగా ఉన్న పాలకొండ నేడు హైదరాబాద్ లో సైతం కుగ్రామంగా ఉండి ఎంతో అభివృద్ధి చెందిన మణికొండను తలపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, స్థానిక కౌన్సిలర్ మూస నరేందర్, బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీశైలం, మాణిక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎదిగే కొద్దీ ఒదిగే లక్షణం రాఘవేంద్రుడిది

- అమెరికా పారిశ్రామిక రంగంలో అగ్రగన్యుడు.
- నేడు సామాన్యుడిగా మన ముందుకు...
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎదిగే కొద్దీ ఒదిగే లక్షణం రాఘవేంద్రుడిదని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలోని పాతకోట తండా గ్రామపంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించి మాట్లాడారు ఉన్నత చదువులు చదివిన వారు ఎవరైనా అమెరికాలో స్థిరపడాలని కోరుకుంటారు. ఆర్థికంగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలలు కంటా రన్నారు. తన కుటుంబ సభ్యులతో సంతోషంగా ప్రపంచ విహార యాత్ర చేయాలనుకుంటారు. కానీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మనస్తత్వం మాత్రం అలా కాదు. మనం ఒకరం సుఖంగా ఉంటే సరిపోదు. జన్మనిచ్చిన మన ప్రాంతానికి సేవ చేసినప్పుడే ఈ జన్మకు సార్థకత అంటాడు. అందుకే ప్రపంచంలోనే అగ్ర దేశమైన అమెరికా దేశంలో పారిశ్రామిక రంగంలో ఉన్నత శిఖరాలకు ఎరిగిన ఆయన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ గా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనుకున్నాడు అంచలంచలుగా ఎదిగుతూ అమెరికా



పౌరసత్వాన్ని సైతం వదులుకొని మనదేశ సేవ కోసం ఒక సామాన్యుడిలా మన ముందు నిలిచాడు. ప్రజాసేవ చేయడానికి ముందుకు వచ్చారు సుంకి రెడ్డి లిరాఘవేందర్ రెడ్డి .గ్రామాలలో తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా కల్పిస్తూ నియోజకవర్గానికి ఒక సోదరునిగా నిలుస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తున్నారు. తన బలం...బలగం...ప్రజలేనని వారి యొక్క సుఖ సంతోషాలే నావని తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పెద్దలు అంటే ఎంతోలి గౌరవం అంటున్నారు ఆయన... వారి అనుభవాలను సవాదానంగా వింటూ ముందుకెళ్తున్నారు . నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కా రానికై గ్రామ గ్రామాన పల్లె పల్లెనా రాత్రనకా పగలనక ఎండనక వానసక తిరుగుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఆయనకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు.ప్రజాసేవ కోసం మరింత శ్రమిస్తామన్నారు.ప్రజల కోరిక మేరకు తండాలో హనుమాన్ గుడి గ్రిల్స్,బండలు, పెయింటింగ్ నిర్మాణానికి సహకార అందిస్తామన్నారు. తాగునీటి కోసం శుద్ధ జల ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తర్వాత ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పికేటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ అలివేల జీర్యా నాయక్, ఉప సర్పంచ్ గురు సింగ్ వార్డ్ మెంబర్లు తండా పెద్దలు దేశ్యా నాయక్, వాచ్యనాయక్, శ్రీను, శ్రీను నాయక్ గ్రామస్తులు యువకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
శనివారం 8 ఏప్రిల్ 2023



మొక్కలకు ట్యాంకర్ తో నీరుపట్టాలి: కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు మున్సిపాలిటీ ట్యాంకర్ తో నీరు పట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల వెంట రహదారి మొక్కలకు వాటర్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పట్టించారు. పట్టణంలో పచ్చదనం వెల్లి విరిసేలా ప్రతి మొక్కను కుటుంబ సభ్యులుగా పోషించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది మొక్కల పెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న

రోడ్డు డివైడర్ పనులు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని రోడ్డు డివైడర్ పనులు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఒక లక్ష 50 వేల రూపాయల నిధులతో పనులు చేపట్టారు. మొదట అమరచింత రోడ్డు మార్కెట్ యార్డు నుంచి గాంధీ చౌక్ వరకు ప్రస్తుత పనులు కొనసాగుతున్నాయి.

సగర ఫెడరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

సగర సంఘం సంక్షేమంకోసం, సగర ఫెడరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడిన కమిటీ పరిచయం, సన్మానం, సగరుల సమస్యలపై మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సగర సంక్షేమంకోసం, ఫెడరేషన్ ఏర్పాటుకోసం గ్రామాల్లో సగరుల కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పలు హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన సగర పట్టణ కమిటీ అధ్యక్షులు మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి రావుల వెంకటేష్, కో-శాధికారి చీర్ల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు పోతుల పల్లి రాజు, చీర్ల పెద్దనాగులు, ఉపాధ్యక్షుడు చీర్ల శాంతన్న, మన్యం, గుంటీ నారాయణ, సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవ సలహాదారులు ఆర్బీ ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకా సత్యంసాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు గుంటి వినోద్‌సాగర్, సగర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుసాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి సాగర్, పెబ్బేటి శ్రీనివాసులు, కౌన్సిలర్ సత్యనారాయణ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సగర ఉద్యోగులు సత్యం సాగర్, శీను రాములు, జనార్ధన్, నాచనల్లి రాజు సాగర్, సురేందర్, సూగూరు బాలస్వామి, సూగూరు రాజు చీర్ల గోపాల్ చిలుకా బాలస్వామి చీర్ల గోవర్ధన్, చిన్న రాయుడు పాల్గొన్నారు.



పండుగలకు ప్రభుత్వ సముచిత స్థానం : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలను సమానంగా గౌరవిస్తూ సముచిత స్థానం కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రంజాన్ గిఫ్ట్ ప్యాక్ పంపిణీ కార్యక్రమానికి మంత్రితోపాటు కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రంజాన్ పండుగను సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను జరుపుకోవడానికి దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగకు పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తుందన్నారు. అన్ని పండుగలను సమానంగా గౌరవిస్తూ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఈ సందర్భంగా వంద మందికి రంజాన్ గిఫ్ట్ ప్యాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్‌రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) నిరసనలు

నవతెలంగాణ -వనపర్తి

ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతున్నదన్నారు. బయ్యారం ఉక్కు, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తడంలేదన్నారు. యూపీఏ హయంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దుచేసిందన్నారు. కృష్ణా నదీజలాల పంపిణీ పంచాయతీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుచేసి రెండు నదులను తన పరిధిలోకి లాక్కుంది. గిరిజన, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8న తెలంగాణ రాకను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాపితంగా నిరసనలు తెలియజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లాలోని భగీరథ ఫంక్షన్‌హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నర్సింగ్ కాలేజ్ వనపర్తి వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో జిల్లా ఉప వైద్యఅధికారి డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ సౌభాగ్య లక్ష్మి పీవోఎన్సీడీ, డాక్టర్ ఇస్మాయిల్ పీవోఎన్‌హెచ్‌ఎం, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. యోగా ట్రైనర్లు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. యోగాలోని ఒక్కొక్క ఆసనానికి ఉన్న విశిష్టతను తెలియపరుస్తూ విద్యార్థులచే సాధన చేయించారు. హెల్త్ మేళాను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ శారీరక శ్రమ చేస్తూ ఆహార నియమాలను పాటించాలని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపుమేరకు అందరికీ ఆరోగ్యం అన్ని రకాలుగా అనే నినాదాన్ని ఈ 2023 సంవత్సరానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



నవ తెలంగాణ- పెబ్బేరు

మండల పరిధిలోని రామాపురంలో శుక్రవారం క్రికెట్ పోటీలను ఎస్ఐ జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. రామాపురం ప్రిమియర్ లీగ్ టు క్రికెట్ పోటీలను రామాపురంలో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని క్రికెట్ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటిస్తూ, దెబ్బలు తగిలించుకోకుండా, ఉల్లాసంగా, స్నేహాభావంతో ఆడండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాం మోహన్‌రెడ్డి, నాగరాజు, శరవయ్యసత్యనారాయణ రెడ్డి, గోకారి, మూర్తి, కొండల్, చంద్ర శేఖర్‌రెడ్డి, తిరుపతి, గోపాల క్రిష్ణ అంజి,రాజేష్ రెడ్డి, మల్లేష్, శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట లోని ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 వ తేదీ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఒక లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి 50 వేలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల టీమ్ లు తగిన ఆధార్ కార్డ్ లతో 2వేల రూపాయల ఎంట్రీ ఫీస్ క్రింద తెలిపిన ఫోన్ నంబర్ లకు పంపి రిజిస్ట్రేషన్ చేయించగలరని తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. పూర్తి వివరాలకు నవీన్ 9966071291,మహేష్ 9885899113, సందీప్ 9398054693 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నాయీబ్రాహ్మణ షెడ్‌కు భూమి పూజ

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని వైకుంఠధామం వద్ద నాయీ బ్రాహ్మణషెడ్‌కు మున్సిపల్ నిధుల నుంచి మున్సిపల్ చైర్మన్‌పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ రూ. 5లక్షలు మంజూరు చేసి అట్టి పనులకు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ షెడ్ పనులు పూర్తయితే.. కొత్తకోట నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో హిందూ స్మశాన వాటిక దగ్గర దినవరాలకు సంబంధించిన గుండ్లు చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేషిని విశ్వేశ్వర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,మున్సిపల్ కౌన్సిలర్లు రాములు యాదవ్,ఖాజా మైనో ద్దీన్, రామ్మోహన్ రెడ్డి,నారాయణమ్మ వెంకట్ రెడ్డి,ఎరుకలి తిరుపతయ్య, కో -ఆప్షన్ సభ్యులు ఎండీ వసీం ఖాన్, ఐటిఐ కార్యదర్శి ఎండీ మజీద్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఎం రామస్వామి, గౌరవ అధ్యక్షులు ఏ మహేష్, ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎం నరేందర్, జి రాందాస్ , స్వామి, జి భాస్కర్, జి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఔదార్యం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

కుటుంబ సభ్యులు ఎవరు పట్టించుకోకపోవడంతో అన్ని తామై అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటి స్ఫూర్తిని కలిగించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అచ్చంపేట పట్టణ 18 వ వార్డు కౌన్సిలర్ అప్ప శివ అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని 18వ వార్డులో నివాసముంటున్న దుర్గ అనే మహిళ కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఒంటరిగా ఉంటూ శుక్రవారం నాడు ఉదయం మరణించిందని తెలిసిన వెంటనే శానిటైజర్ అధికారి తిరుపతయ్యకు సమాచారం ఇవ్వగానే పారిశుద్ధ్య కార్మికులు దుర్గకు ఎవరూ లేకున్నా కుటుంబ సభ్యులు పట్టించుకోకున్నా మేమంతా ఉన్నామని మానవత్వంతో ముందుకు వచ్చి శాస్త్రోక్తం గా దుర్గ శవానికి అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలు చేశారని తెలిపారు. మానవత్వంతో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి పెద్దమనస్సు చాటుకున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు.

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగడతాం : కాంగ్రెస్



నవ తెలంగాణ-కొత్తకోట

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టుతమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని భుత్కుర్‌లో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు తడుతూ ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జాగవున్న ప్రతిఒక్క నిరుపేదకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని అన్నారు. ఒకేసారి 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, వరి పంటకు మద్దతు ధర 2,500 అందచేస్తామని తెలిపారు. రైతులకు, కౌలు రైతులకు సంవత్సరానికి 15,000 పెట్టుబడి సహాయం కింద రైతులకు ఇస్తామన్నారు. భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12వేల సహాయం చేస్తామని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, టీపీసీసీ ఫిషర్మేన్ రాష్ట్ర కార్యదర్శి మరెన్నగారి మహేష్, దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్, కొత్తకోట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, భూత్కుర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బంగారయ్య, చెంద్రాయుడు, పెద్ద నాగన్న, పెద్ద శేఖర్, కృష్ణయ్య, బుచ్చన్న, కొల్లం, రాంబాబు, బాలయ్య, పెద్ద బడ్డన్న, కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు శివ, గంగాధర్, రఘు, నరేష్, క్రాంతి, ప్రవీణ్, చందు, బాలరాజు, చంద్రకాంత్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తండాకు బీటీ రోడ్డు మంజూరుపై హర్షం



నవతెలంగాణ- పెబ్బేరు

కంచిరావుపల్లి తండాకు బీటీ రోడ్డు మంజూరు కావడంపై మున్సిపల్ ఎద్దుల కరుణ శ్రీసాయి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిధులతో 4.50 కిలోమీటర్ల పొడవు(44 రోడ్ నుంచి ఫిషరీష్ కాలేజ్ పక్కనుంచి కంచిరావుపల్లి తండావరకు) రూ. 3 కోట్ల45 లక్షల వ్యయంతో బీటీరోడ్డు నిర్మితమవుతున్న సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కంచిరావుపల్లి తండా సర్పంచ్ గోపెమ్మ, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వారి సమస్యలు తీరుస్తున్నటువంటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, మండల అధ్యక్షుడు వనం రాములు, నాయకులు నయక్, బాలస్వామి, శేఖర్ గౌడ్, మేఘ రెడ్డి, సురేష్, శ్రీను పెబ్బేరు పట్టణ రైతులు పాల్గొన్నారు.

మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడిగా కృష్ణ ముదిరాజ్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా బి కృష్ణ ముదిరాజ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు చెన్న రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం బీఎస్పీ పార్టీతోనే సాధ్యమని 52 శాతం బీసీలకు తగిన ప్రాధాన్యత ఈ పార్టీలో ఇవ్వడం జరిగిందన్నారు. 70 శాసనసభ అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తామని చిత్తశుద్ధి ఉంటే మిగతా పార్టీల నాయకులు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ ప్రకటించినటువంటి ఈ సీట్లను మిగతా పార్టీల వారు కూడా ఇవ్వాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోల్గర తిరుమలేష్, అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్యం, పెద్దమందడి మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము వసంత్, గణపురం మండల అధ్యక్షులు కే గోపాల్, బివిఎఫ్ జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్ర, పెద్దమందడి సీనియర్ నాయకులు బాలరాజు సాగర్, సాయి ముదిరాజ్ ,కొమ్ము నరసింహ, బోయ బండలయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన బహుజనుల హక్కుల కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని ఆయన సాహసాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా పోరాటాలు చేశారని అటువంటి మహానాయకుని స్మరించుకోవడం మన ధర్మమని ఆ నాయకులు జ్ఞాపకం చేసుకొనుటకు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు బిసి కమిషన్ అధికారులు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు. ఆయన విగ్రహాన్ని పాలిటెక్నిక్ కళాశాల గేటు ముందు ఎడమవైపున గుర్రంపై ఉన్నటువంటి కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాల పరామర్శ



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత వివిధ పట్టణాలలో మృతి చెందిన కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆత్మకూరు మండల పరిధిలోని పెన్నెంచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని దర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అదేవిధంగా అమరచింత మున్సిపాలిటీలోని ఆటో ఖదీర్ గారి కుమార్తె సమ్రీన్ బేగం అనారోగ్యం కారణంగా చనిపోవడంతో ఇట్టి విషయం తెలుసుకున్న నాయకులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్ భ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ గౌడ్, ఆత్మకూరు టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,గాండ్ల రఘు ,ఖాజాన్న ,మొబైల్ ఖా విజయలక్ష్మి , వాకిటి శ్రీహరి, రహమతుల్లా, తులసి రాజు,తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలానికి శాశ్వత పరిష్కారం

- 40 సంవత్సరాల సమస్యకు పరిష్కారం
- సమావేశంలో మున్సిపల్ పాలకవర్గం



నవతెలంగాణ -పెబ్బేరు

రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పెబ్బేరు సంత స్థలానికి శాశ్వత పరిష్కారం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి, వైస్‌చైర్మన్ కర్రస్వామి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడారు.. పెబ్బేరులో ప్రతి శనివారం జరిగే సంత, పెబ్బేరు అభివృద్ధికి ప్రజల జీవనోపాధికి కల్పతరువు లాంటి సంతస్థలం 40సంవత్సరాల నుంచి శ్రీవేణుగోపాల స్వామి ఆలయం పూజారుల పేరిట ఉండిందన్నారు. ఆలయం పేరిట మొత్తం 30ఎకరాల 19గుంటలు ఉండేదన్నారు. 1982 సంవత్సరం నుండి పెబ్బేరులో కొనసాగుతుందన్నారు. అప్పట్లో మూడు ఎకరాల్లో సంత కొనసాగేదని వారు గుర్తు చేశారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 12.28 ఎకరాల్లో సంత కొనసాగుతుందన్నారు. స్థలాన్ని అప్పట్లో గ్రామపంచాయతీ పేరిట చేయాలని సర్పంచులు ప్రజలు ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలించలేదన్నారు. స్థలం తమదే అంటూ పూజారులు కోర్టుకు వెళ్లారని అప్పటినుంచి కోర్టు పరిధిలో ఉన్నందున శాశ్వత అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. ఇటీవల హైకోర్టు పూజారిలా పేరిట స్థలానికి ఓ ఆర్సీ ఇచ్చిందన్నారు. దీంతో కొందరు ప్రభుత్వంపై, మున్సిపాలిటీ పాలకవర్గంపై సొంత స్థలం పోయిందని ప్రచారం చేశారన్నారు. దీంతో సంతపై ఆధారపడ్డ వ్యాపారులు వినియోగదారులు ప్రజలు ఆందోళనకు గురయ్యారన్నారు. పాలకవర్గం అంతా సంత అభివృద్ధి జరగాలంటే స్థలం శాశ్వత పరిష్కారం కావాలనే ఉద్దేశంతో కృషి చేస్తూనే ఉన్నామన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి పాలకవర్గం తీసుకుపోయిందని మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. ఇప్పటికే 12.28 ఎకరాల స్థలాన్ని ఎమ్మార్వో పేరిట చేశారని మున్సిపల్ పాలకవర్గం ప్రజలు సూచన మేరకు మరో మూడు ఎకరాల 12 గంటలు కలిపి మంత్రి ఆదేశాలతో 16 ఎకరాల స్థలం సంత జరిగేందుకు తాసిల్దార్ పేరిట చేసేందుకు పూజారులు అంగీకరించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం 16 ఎకరాల స్థలాన్ని తాసీల్దార్ నుంచి మున్సిపాలిటీకి కేటాయించేందుకు అంగీకారం రావడంతో స్థలానికి శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. స్థలం శాశ్వత పరిష్కారానికి కృషిచేసిన మంత్రి నిరంజన్‌రెడ్డికి అంగీకరించిన ఆలయ పూజారులకు పాలకవర్గం పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొందరలోనే స్థలాన్ని మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చాక శాశ్వతంగా నిర్మాణాలు చేపట్టి రాష్ట్రంలోనే మోడల్ సంతగా మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడ్డ తర్వాత మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అభివృద్ధిలో పట్టణ ప్రజలు సంత గుత్తేదారులు పార్టీలకతీతంగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్వతీ మహేందర్ గౌడ్, సుమతి ఎల్లయ్య , చిన్నఎల్లారెడ్డి, నాయకులు సత్యనారాయణ, వేణు యాదవ్, సాయినాథ్, శంభు రాము, బలరాం నాయుడు, శేఖర్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

అలంపూర్ : ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అలంపూర్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం అలంపూర్ పట్టణానికి చెందిన హిరన్మయి (21) తిరుపతిలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుంది. తల్లిదండ్రులు ఇద్దరు జోగులాంబ ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం తల్లిదండ్రులు ఇద్దరు విధి నిర్వహణలో భాగంగా ఆలయానికి వెళ్లారు.తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వచ్చి చూడగా తన కూతురు హిరణ్మయి ఇంట్లో లుంగీతో ఉరి వేసుకొని ఉండడంతో వెంటనే అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లుగా వైద్యులు నిర్ధారించినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. మృతురాలు హిరణ్మయికి వచ్చే మే నెలలో వివాహం చేయడనికి నిశ్చయించుకున్నారని తెలిపారు. మృతురాలు కి అప్పుడప్పుడు కడుపు నొప్పి వస్తుండేదన్నారు. మృతురాలికి తాము నిశ్చయించిన పెళ్లి సంబంధం ఇష్టం లేకనో లేక మరే కారణంతోనో తనకు తానుగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలు తండ్రి శ్రీనివాస శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



భారతీయ యువ మోర్చా వరల్డ్ హెల్త్ డే



కోడేరు: మండలంలోరాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు భారతీయ పార్టీ ఆవి ర్భావం సందర్భంగా తలపెట్టిన స్వచ్ఛ భారత్‌ను మండలంలోని పీహెచ్‌సీలో భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. దాంతోపాటు వరల్డ్ హెల్త్ డే సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ దశరథం ఆధ్వర్యంలో యువమోర్చా ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్‌డేను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు తీగలపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి తుమ్మల బాలపీరు, మండల అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాను,రవీందర్‌రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలతో మోసం

నవతెలంగాణ- కల్వకుర్తి

మోసపూరిత వాగ్దానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని కాంగ్రెస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రాపోతు అనిల్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో మోసపూరిత బహిరంగ చార్జిసీట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో పర్యటించిన సీఎం కేసీఆర్ వివిధ వాగ్దానాలు ఇచ్చి ఇప్పటికీ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఆమనగల్లులో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటికీ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగానే నియోజవర్గం అభివృద్ధి విషయంలో అన్నిరంగాల్లో వెనుకబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికాంత్‌గౌడ్, శ్రీకాంత్, మహేష్, వంశీ, శేఖర్‌గౌడ్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగుల జీవితాలతో బీజేపీ చెలగాటం



నవతెలంగాణ -కొల్లాపూర్

రాజకీయ స్వప్రయోజనాల కోసం బీజేపీ నాయకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ వర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం కార్యాలయంలో భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పదోతరగతి ప్రశ్నాపత్రాల లీకేజీపై రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్ డిమాండ్‌చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఈ కుట్ర పన్నాడని అన్నారు. దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న మహాదీక్ష హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద ఉంటుందని, దీక్షకు వేలాదిమంది నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, చంటి, రాము తదితరులు పాల్గొన్నారు.

చలో హాజీపూర్‌ను విజయవంతం చేయండి



నవతెలంగాణ- బల్మూర్:

మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిఖితమృతికి నిరసనగా కార్యక్రమాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మం డల అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ.. నిఖిత మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న హైదరాబాద్ శ్రీశైలం ప్రదాన రహదారిని దిగ్బంధం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, వెంకటస్వామి, రాజేష్, తీర్పతయ్య, మల్లేష్, సాయి, హరి, పృథ్వి పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా సి.కళ్యాణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో పార్టీనీ బలోపేతం చేసేందుకు కృషిచేయాలనీ బీఎస్పీ నాయకులు ఆకాంక్షించారు. బీఎస్పీ మండల అధ్యక్షుడిగా పనిచేసిన మడుపు నాగేష్‌ను అసెంబ్లీ కమిటీలోకి తీసుకోనున్నట్టు తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్‌గా బి.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఎస్పీ చేసే కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు నిరంతరం చేరవేసేందుకు అహర్నిశలు కృషి చేయాలని బీఎస్పీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్, కో-శాధికారి ఆనంద్, నాయకులు రాంచందర్, వెంకటయ్య, రాజ్, మహేష్, పర్వతాలు, బాలరాజ్, బాలనాగులు, వెంకటేష్, అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, కో-శాధికారి ఆనంద్, నాయకులు రాంచందర్, వెంకటయ్య మహేష్, పర్వతాలు, బాలరాజ్ పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జీతో.. విచారణ జరిపించాలి



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర నాయకులు ఎర్రం గురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను టీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వరుసగా పేపర్ లీకేజీల ఘటనలు జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి కనీసం స్పందిం చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. క్యూరింగ్ మరిచారు

బిజినేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధుల నుంచి సీసీ రోడ్లు వేశారు. వాటిని క్యూరింగ్ చేయకుండా మరిచిపోయారని కారుకొండలో రోడ్డు వేసి దాదాపుగా వారం పైనే అవుతున్న నేటికి నీళ్ల పట్టడం లేదని ఆయా గ్రామ ప్రజలు తెలియజేశారు. అదేవిధంగా బిజినేపల్లి పంచాయతీలో పోలీస్‌స్టేషన్ సమీపంలో అయ్యప్ప గుట్టవరకు వేసిన సీసీరోడ్డుకు క్యూరింగ్ చేయడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. లక్షలు వెచ్చించి రోడ్డు వేసుకున్న క్యూరింగ్ చేయకపోవడంతో నాణ్యత లోపిస్తుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్యూరింగ్ చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఆస్తి పన్ను వసూలు చేయడంలో..

మున్సిపల్ నిర్లక్ష్యం



నవతెలంగాణ -అచ్చంపేట

మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పేదల పై బలవంతంగా ముక్కు పిండి ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. కానీ కొందరు సంపన్నులు, కొన్ని ముఖ్యమైన భవనాలకు ఇంటి నెంబర్లు ఇవ్వకుండా ఆస్తిపన్ను వసూలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. అచ్చంపేట పట్టణం రోజురోజుకు విస్తరిస్తుంది. వసతులు, సౌకర్యాలు కల్పించడంలో మునిసిపల్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రస్తుతం అచ్చంపేట మున్సిపాలిటీలో 6000పైగా అధికారికంగా నివాసం గృహాలు ఉన్నాయి. కానీ వాస్తవానికి గోకుల్‌నగర్, మహేంద్ర నగర్, ఇంద్రనగర్‌లో ఆదర్శనగర్‌లలో కొన్ని వందల ఇండ్లకు ఇంటి నెంబర్లు లేవు..

అధికారులు ఇంటి నెంబరు ఇస్తే మునిసిపల్ ఆదాయానికి ప్రతి ఏడాది ఆదాయం పెరిగే అవకాశం ఉంది కానీ అధికారులు దీనిపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేవలం మునిసిపాలిటీ అధికారులు గుర్తించిన ఇంటి నిర్మాణాల సంఖ్య ఆధారంగా ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. 2022 -23 ఆర్థిక సంవత్సరంలో అచ్చంపేట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా లక్ష్యంగా 3 కోట్ల 24 లక్షల 81000 వసూలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. కానీ ఆర్థిక సంవత్సరం మార్చి 31 వరకు 2 కోట్ల 14.లక్షల 99 వేల రూపాయలు మాత్రమే వసూలు చేశారు. ఒక కోటి 9.లక్షల, 12 వేల రూపాయలు ఆస్తి పన్ను వసూలు చేయలేకపోయారు. గత ఆర్థిక సంవత్సరం సంబంధించి ఎంచుకున్న లక్ష్యానికి మున్సిపల్ అధికారులు చేరుకోలేకపోయారు.

చెంచులకు ఇండ్లు నిర్మిస్తాం : ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పదర మండల పరిధిలోని చెంచుపెంటను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి గువ్వల అమల గురువారం రాత్రి కాలి నడకన చెంచు ప్రజల మధ్యకి వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు చెంచులను ఆప్యాయంగా పలకరించారు. గీసుగండి చెంచు పెంటలో నివసిస్తున్న 40చెంచు కుటుంబాలకు ఒక సంవ త్సరం పాటు వారికీ కావాల్సిన నిత్యావసరసరుకులను అందజేస్తానని తెలిపా రు. తాగునీటికి ఇబ్బంది లేకుండా కృష్ణానది నుంచి చెంచు పెంట వరకు కావాల్సిన పైప్‌లైన్, ఇంజిన్‌ను ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. చెంచులు గీసుగండి ప్రాంతం నుంచి అచ్చంపేటకు వేస్తే వారికి నివసించడానికి 40కు టుంబాలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ ప్రాంతానికి వచ్చి చెంచు లను కలిసి వారితో గడపడం గొప్ప ఆనందాన్ని ఇచ్చి ందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాంబాబు నాయక్, మండల అధ్యక్షుడు జగపతి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, డిప్యూటీ సర్పంచ్ అంజయ్య, మద్దిమడుగు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, ఇప్పలపల్లి సర్పంచ్ తారాసింగ్, మధు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఎంపీ రాములు నిధులు రూ. 5 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ జయమ్మ పర్వతాలు , ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య , ఉప సర్పంచ్ జంగమ్మ , బీఆర్ఎస్ నాయకులు వెంకట్రావు, గున్నెళ్ల శ్రీనివాస్‌లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎంపీ రాములు సహకారంతో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ మహేందర్, మాజీ సర్పంచ్ అంతయ్య, గ్రామస్తులు మల్లేష్ ముదిరాజ్, శ్రీనివాసులు ముదిరాజ్, దుబ్బకృష్ణయ్య, దుబ్బలక్ష్మయ్య, దుబ్బ శంకర్, దుబ్బ బాలింగం, దుబ్బ సలేశ్వరం, దుబ్బ సలేశ్వర్, దుబ్బ రాజు, దుబ్బ జగదీశ్వర్, దుబ్బ బాలీశ్వర్, మాల అంజయ్య, కొమ్ము కృష్ణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఔదార్యం

అచ్చంపేట రూరల్: కుటుంబ సభ్యులు ఎవరు పట్టించుకోకపోవడంతో అన్నితామై అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటి స్ఫూర్తిని కలిగించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలు పుతున్నానని అచ్చంపేట పట్టణ 18వ వార్డు కౌన్సిలర్ అప్ప, శివ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో నివాసముంటున్న దుర్గ అనే మహిళ కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఒంటరిగా ఉంటూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. వెంటనే శానిటైజర్ అధికారి తిరుపత య్యకు సమాచారం ఇవ్వగానే పా రిశుద్ధ్య కార్మికులు దుర్గకు ఎవరూ లేకున్నా, కుటుంబ సభ్యులు పట్టించుకోకున్నా మేమంతా ఉన్నామని మానవత్వంతో ముందుకు వచ్చి శాస్త్రోక్తంగా దుర్గ శవానికి అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలు చేశారని తెలిపారు. మానవత్వంతో అంత్యక్రియలు నిర్వహించి పెద్దమ నస్సు చాటుకున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా మంత్రి నర్సింహయ్య

మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని శుక్రవారం తెలంగాణ మాలమహానాడు, జాతీయ మాలల ఐక్యవేదిక, మాలల చైతన్య సమితి, కాటికాపర్ల బ్యాగరి సంఘం, సంఘాల ప్రతినిధులు కలిసి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీచైర్మన్‌గా కన్వీనర్లుగా మంత్రి నర్సింహయ్య ఎన్నికైయ్యారు. కాడం బాలరాజ్, కంచిమీ లక్ష్మణ్ వైస్ చైర్మన్‌లుగా ఎడ్లకృష్ణయ్య, మంత్రి చెన్నకేశవులు, కానుగడ్డ యాదయ్య, మూలే కేశవులు బ్యాగరి వెంకటస్వామి, గుడ్ల రాజశేఖర్ ఎస్ పోతుల కర్న, కావలి వెంకటయ్య, పత్తిగోపాల్, కో- కన్వీనర్లుగా కావాలి రమేష్, గుంత లక్ష్మయ్య, కంచిమీ గోపాల్, బ్యాగర్‌చెన్నయ్య, వెంక టేష్, పాశం సుభాష్, విజయభాస్కర్, మంత్రి వెంకటరాములు, పత్రిశ్రీను, కో-ఆర్డినేటర్లుగా కాడం రాఘవేందర్, డబ్బా రాములు, మిట్టమీది బాలరాజ్, గుడ్ల రవికుమార్, సలహాదారులుగా మంగి చలపతి, పి.బి శ్రీనివాసులు, బండి రమాకాంత్, కరెంట్ యాదయ్య, బాంబే నర్సింహులు, ఎత్తట్ కేశవులు, లింగమద్ది వెంకటరాములు, కార్యవర్గ సభ్యులుగా పత్తి మహేష్, తోళ్ల మాసయ్య, గోకం చెన్న య్య, బ్యాగరి, శ్రీనివాసులు, అరేందర్, పట్నం బంగారు, పుంటికూర చెన్నయ్య, కాడం రఘురాం, సాతర్ల శివకుమార్, ధర్పల్లి బాలకృష్ణయ్య, కథలయ్య, బండి రఘుకుమార్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మంత్రి నర్సింహయ్య, కన్వీ నర్లు కాడం బాలరాజ్ కంచి లక్ష్మణ్ మాట్లాడుతూ.. క్రిస్టియన్‌పల్లిలోని సర్వేనెంబర్ 523లో మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్‌గౌడ్ అడిగిన ఎంబడే మాలల అభివృద్ధికోసం మాలల కమ్యూనిటీ భవనం ఏర్పాటుకోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, వారికి మా లల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అంతేకా కుండా మాలల భవన నిర్మాణంకోసం రూ. 20 లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పారని తెలిపారు. అంబేద్కర్ మాలల స్ఫూర్తి భవనంకోసం స్థలం ఏర్పాటు చేయడంలో అర్బన్ మండల తాసిల్దార్ పార్థసారథి, సర్వేర్ రంగస్వామి స్థలం కేటాయించడంలో చొరవ చూపారని మాలల జాతిఎప్పటికీ మరువదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోటకొండ రాములు, కాడం కథలయ్య, ఖాజురవన్ నరేష్, సాతర్ల శ్రీధర్, బైండ్ల శ్యాంసుం దర్ తదితరులు పాల్గొన్నారు.



పోడుభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ అశోక్



నవతెలంగాణ- కొల్లాపూర్

సాగు చేస్తున్న గిరిజన భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముక్కుడుగుండంలో పోడు భూముల రైతులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు పోడుభూములకు పట్టాలిస్తున్నామని, ప్రభుత్వం పకటనలకే తప్పఆచరణలో పెట్టడంలేదని విమర్శించారు. వెంటనే 15 నెలలు గడుస్తున్నప్పటికీ గిరిజనులకు ఏదో రకంగా మాయమాటలు చెబుతూ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రతిసారి మంత్రివర్గ సమావేశంలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని పేపర్ ప్రకటనలు మాత్రమే ఇస్తున్నారు. ఆచరణలో ఎలాంటి అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సాయిప్రసాద్, సింగిల్ విండో సభ్యుడు బోజ్యానాయక్, గిరిజన సంఘం నాయకులు రామునాయక్, చెంచు తోరీబాలయ్య, శంకర్‌నాయక్, సుక్యానాయక్, లాల్‌సింగ్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాపూర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



అచ్చంపేట రూరల్ : బీఆర్ఎస్ కార్యకర్తలే తనకు బగలమని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం సీఎం కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని వివరించారు. సమావేశానికి వచ్చిన పార్టీ కుటుంబ సభ్యులకు దగ్గరుండి భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మండల అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, ఎంపీపీ శాంతాబాయిలోక్యనాయక్, జెడ్పీటీసీ మంత్రియానాయక్, పీఎసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతియాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ ఘనపురం సతీష్, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్రలో.. బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కోడేరు

గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎల్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి రూ. 20వేల 116 రూపాయలు విరాళం అందజేయగా నిర్వాహకులు దురెడ్డి రఘువర్ధన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో శోభాయాన యాత్రలో పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, హైస్కూల్ చైర్మన్ శేఖర్, యూత్ అధ్యక్షులు మిద్దె రాజు, యాప చెట్టులాలు, కొమిరే రాజు, శివ, రాజు, రవి గౌడ్, డ్రైవర్ కురుమయ్య పాల్గొన్నారు.

ఘనంగా 'గుడ్ ఫ్రైడే'



నవతెలంగాణ- తిమ్మాజీపేట

మండలంలోని గుమ్మకొండ అవంచ, బుద్ధసముద్రం, మరేపల్లి తదితర గ్రామాల్లో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఘనంగా గుడ్‌ఫ్రైడే నిర్వహించు కున్నారు. మండలకేంద్రలో ఉన్న హెబ్రీ షాలేం చర్చిలో పాస్టర్ నవీన్ కుమార్ భక్తులకు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మంచి మాటలను వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి చైర్మన్ దేవదాసు, అధ్యక్షుడు దానం బాలరాజు, సంఘ సభ్యులు ప్రసాద్, విజయ్, బెన్నీరాజ్ కుమార్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఆత్మకూర్

మండల పరిధిలోని గోపాన్‌పేటలోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఘనం గా గుడ్ ఫ్రైడే నిర్వహించుకున్నారు. పాస్టర్ డేవిడ్ రాజు ఏసుక్రీస్తును సిలువ త్యాగమని, మానవుని పాపముల నిమిత్తం ప్రజలందరి కోసం శాంతియు తంగా ఆయన చూపిన దారిని చూపిన బోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, చిన్నారు, బాలబాలికలు పాల్గొన్నారు.



పూలే ఆశయసాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

నర్వ : పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఆది గురువులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలేల విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం నివాసంలో పూలే విగ్రహ నిర్మాణ కమిటీ, రాయికోడ్ వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కోరి మారెప్ప, పూలే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఎం.శంకర్, ఎం.గోపాల్, కే. శ్రీనివాసులు, ఉప్పరి రవి, కే రాము పాల్గొన్నారు

బహిరంగ సభలు, ర్యాలీలు బంద్ : ఎస్పీ



మల్దకల్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శుక్రవారం నుంచి మే 6 వ తేదీ వరకు జోగుళాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ కే. సృజన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1861పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని పేర్కొన్నారు.ఆయుధాలు ,పేలుడు సామాగ్రి ,కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని పేర్కొన్నారు. రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధం అన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజే ల ద్వారా సందే శాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్లను వినియోగించడం నిషేదమని వెల్లడించారు. ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తే.. 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. పై నిషేధాజ్ఞల నుంచి విధులలో ఉన్న పోలీసు అధికారులు ,మిలిటరీలో పని చేసేవారు, హెూంగార్డులు, ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే.. కేసు నమోదు : ట్రాఫిక్ ఎస్ఐ



ధరూర్ : మద్యం తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం గద్వాల జిల్లా ఎస్పీ కే. సృజన ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో వివిధ మండలలా పరిధిలో మద్యం తాగి పట్టుబడ్డ 17 మంది వాహనదారులకు గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోయే అవకాశం ఉందన్నారు.మద్యం సేవించి వాహ నాలు నడిపితే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. మూడు చలాన్స్ అంతకంటే ఎక్కువగా పెండింగ్ చలాన్లు ఉంటే వాహనాలను సీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. పెండింగ్లో ఉన్న చలా న్లను క్లియర్ చేసుకోవాలని సూచించారు.నెంబర్ ప్లేట్స్ లేని వాహ నాలకు వెంటనే నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలన్నారు. లేనిచో వాహనాలు దొంగతనానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరికి మించి ప్రయాణించొద్దని సూచించారు.ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపమని వాహనదారులచే గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబంది రామకృష్ణ, రమేష్ , వాహనదారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



ధరూర్/మల్దకల్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్, గద్వాల మండలంలోని వివిధ గ్రామాల సంబంధించి లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మొహమ్మద్ అలియస్ కు రూ.60000లు,పద్మమ్మ కు రూ. 45500లు, శివన్న కు రూ.36000లు, సుదర్శన్‌కు రూ. 34000లు, శ్రీనివాస్ రెడ్డికి రూ. 24000లు, క్రిష్ణకు రూ.20000లు, రాముడు నవన రూ. 20000లు బీసన్నకు రూ.19000లు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ ఎంపీపీ దామోదర్, ఎంపీటీసీ శంకర్ గౌడ్ , సర్పంచ్ సత్యం రెడ్డి, కౌన్సిలర్ శ్రీను, గద్వాల పట్టణ అధ్యక్షుడు గోవిందు, కేటీదొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుందు, గద్వాల మండలం యూత్ అధ్యక్షుడు వేణు, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్యామ్, యుగంధర్ గౌడ్ , భగీరథ వంశీ, రెహమాన్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులు, హరీష్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సభ విజయవంతానికి కృషి చేసిన వారికీ కృతజ్ఞతలు

ధరూర్/ మల్దకల్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం రాత్రి జరిగిన ఆత్మగౌరవ మహాసభకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నడిగడ్డ హ క్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 17న గట్టు మండలం బోయలగూడెం లోలి ప్రారంభమైన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర 21 రోజులపాటు 114 గ్రా మాల మీద సాగినా పాదయాత్రకు రాత్రి, పగలు, ఎండకుసహకరించిన నా కార్యకర్తలకు, సోదరులకు, సోదరీమణులు, ఆత్మీ యులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మీ సహ కారం ఎల్లపుడు ఇలాగే ఉండా లని కోరుకుంటూ గద్వాల్ కోటపై బహుజన జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్ ఆకునూరి మురళి, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ , కో కన్వీనర్ డాక్టర్ సంఘం రెడ్డి, పృథ్వీరాజ్ యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బహుజనులపై దాడులు చేస్తే ఉపేక్షించేదిలేదు

- చైర్మన్ రంజిత్ కుమార్

మల్దకల్ / ధరూర్ : బహుజనులపై దాడులు చేస్తే ఉపేక్షించేదిలేదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగొళ్ల రంజిత్ కుమార్ చైర్మన్ రంజిత్ కుమార్ హెచ్చరించారు. గురువారం గద్వాల పట్టణంలో జరిగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జన సంద్రాన్ని చూసి దశాబ్ద కాలంపాటు నడిగడ్డలో పాలిస్తున్న పాలకులు జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. కేటి.దొడ్డి. మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు అంజిరెడ్డి నాగ రాజు ఇంటి తలుపులు పగులగొట్టి దారుణంగా దాడికీ పాల్పడడం తగద న్నారు. ఇంటి తలుపులు పగలగొట్టడమే కాకుండా ఇంట్లో ఉన్న వస్తువు లను బయటకు విసిరేసి చెల్లా చెదురం చేసిన సంఘటన గువ్వలదిన్నె గ్రామ ంలో చోటుచేసుకుందని పేర్కొన్నారు.నాగరాజును చంపేస్తాం అని భయా ందోళనకు గురిచేసి ఏకంగా ఇంటిపై దాడిచేయడం హేయమైన చర్యగా భావిస్తు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండి స్తున్నా మని అన్నారు. గువ్వలదిన్నెలో నాగరాజు ఇంటిపై దాడిచేసిన అధికార పార్టీ నాయ కుడు అంజిరెడ్డి పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయ కులు రంగస్వామి, అవనిశ్రీ, ఆలూరు వెంకట్రాములు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప,సహాయ కార్యదర్శి చిన్నరాముడు, తిరుమలేష్, ఎల్లేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం : మంత్రి



నవ తెలంగాణ - ధన్వాడ

గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలిచే గురు లోకామసంద్ బావోజీ జాతరను ప్రభుత్వం నిర్వహించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, క్రీడల శాఖ మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లాలోని మద్దూర్ మండలం తిమ్మారెడ్డి పల్లిలో నెలకొన్న గిరిజనుల ఆరాధ్య దైవం గురు లోకామసంద్ మహరాజ్ జాతర సందర్భగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక శాసన సభ్యులు పట్నం నరేందర్ రెడ్డితో కలిసి స్వామి లోకామాసంద్, కాళికా మాత దర్శనం చేసుకున్నారు. అలాగే రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న గిరిజన అతిథి గృహానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులకు సేవాలాల్ మహరాజ్ మరొకరు లోకా మసంద్ ఆరాధ్యులని అన్నారు. లోకామసంద్ జాతరకు దేశం నలుమూలల నుంచి గిరిజనులు విచ్చేస్తారని తెలిపారు. జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కలెక్టర్ కోయ శ్రీహర్ష పకడ్బందీగా ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. శాశ్వత ప్రాతిపదికగా తాగునీరు, 50 మరుగుదొడ్లు, ఇతర పారిశుధ్య పనులు సజావుగా నిర్వహించారన్నారు.అంతకుముందు ప్రభుత్వాలు గిరిజనులకు ప్రలోభాలు పెట్టారు తప్పా ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక తమ తండా తమ రాజ్యం చేస్తూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం జరిగిందన్నారు. గిరిజనుల సామాజిక ఆర్థికాభివృద్ధికి విద్య, వైద్యం, రాజకీయ గౌరవం కల్పిస్తుందని చెప్పారు. గత సంవత్సరం ప్రారంభోత్సవం చేసుకున్న బ్రిడ్జి , మద్దూర్ నుంచి మైసమ్మ వరకు డబుల్ రోడ్డు, అతిథి గృహం పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బ్రిడ్జి సమీపంలో ఒక చెక్ డ్యామ్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పేదలు కళ్యాణం చేసుకునే విధంగా ఇక్కడే ఒక స్టేజి తో పాటు షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆలయ కమిటీని సూచించారు. స్థానిక శాసన సభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జాతర సమయంలో వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సారి తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ లైట్లు, పారిశుధ్యం తదితర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. తెలంగాణా గిరిజనులు మాత్రమే కాకుండా రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రూ.6 కోట్ల తో శంఖస్థాపన చేసిన బ్రిడ్జి 6 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. స్థానిక గిరిజన నాయకుడు బాల్ సింగ్ మాట్లాడుతూ బావాజీ జాతరను రాష్ట్ర జాతరగా ప్రకటించాలని, అదేవిధంగా ఇక్కడ తండాలకు వస్తున్న రోడ్లను డబుల్ రోడ్ చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు 500 గదుల కాటేజ్ ల నిర్మాణం చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, పాలమూరు యూనివర్సిటీ వి.సి లక్ష్మీకాంత్ రాథోడ్ , మార్కెటింగ్ చైర్మన్ వీరా రెడ్డి, స్థానిక సర్పంచ్ మనెమ్మ, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







ఆహారం, వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- సీనియర్ సివిల్ జడ్జీ జీ. శ్రీనివాసులు





నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

ఆహారంలో జాగ్రత్తలు పాటించడంతో పాటు వ్యాయామం, నడక మానసిక ఒత్తిడికీ లోనుకాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జీ. శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సెంటర్ చౌక్ నుంచి పాత బస్టాండ్ మీదుగా సత్యనా రాయణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జీ జీ. శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ ఉపయోగాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన సదస్సులతో చట్టాలు, హక్కులపై డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ ద్వారా న్యాయం అందుతుందని అన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా విపత్కర పరిస్థితులలో ప్రజలకు కోవిడ్ ఇంజక్షన్లను ఇచ్చి సేవలందించిన సిస్టర్ సువిశేషమ్మను శాలువా, జ్ఞాపకతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లి కార్జున్ ఉపాధ్యక్షురాలు, శైలజ మల్లికార్జున్, కార్యదర్శి జయచంద్ర మోహన్, కోశాధికారి గీత విశ్వనాథ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ రంజిత్ కుమార్, వైద్యులు రాం బాబు, మదన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేష్ ,పద్మకల ,సౌజన్య, అక్షిత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'గుడ్ ఫ్రైడే'



ధరూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లోని క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహం సందేశమిస్తూ.. శిలువపై తన దేహానికి సీలలు కొడుతున్న వారిని కూడా క్షమించమని భగవంతున్ని వేడుకున్న దయామయుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే' క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజు అని అన్నారు. మానవజాతికి శాంతి, సహనం , అహింసా, సౌభ్రాతృత్వాలను క్రీస్తు తన ఆచ రణ ద్వారా సమస్త మానవాళికి సందేశంగా ఇచ్చారని తెలిపారు. మనుషు లంతా ఒక్కటే అని చెప్పడానికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

12 రకాల నిత్యావసర సరుకులు అందించాలి



నారాయణపేట టౌన్ : చౌక ధర దుకాణాల్లో పేద ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు అందించాలని పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు అనిత డిమాండ్ చేశారు.శుక్రవారం 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని సంతకాల సేకరణ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను నారాయణపేట మండలంలోని అభంగాపూర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకు నిత్యావసర సరుకులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వాలు పిండి, నూనె, గోధుమలు, పసుపు, చింతపండు తదితర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు శ్రీకాంత్, ఇమ్రాన్ , మైనుద్దీన్ ,గోపాల్, మహిళా సంఘం నాయకులు చంద్రకళ, శ్రీలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది : బీఎస్పీ



నవ తెలంగాణ - గట్టు

ఓట్ల కోసం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఎంతకైనా తెగిస్తుందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, గద్వాల నియోజక వర్గ అధ్యక్షులు ఎస్ బండారి రాజు అన్నారు. శుక్రవారం పార్టీ నాయ కులతో సమావేశం ఏర్పాటు చేసి మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లిం లకు అమల వుతున్న రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లను కర్ణాటక ప్రభు త్వం రద్దు చేయడం అరాచకం అన్నారు. రిజ ర్వేషన్లు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు లని.. ఓట్ల కోసం ముస్లిం ప్రజ లకు అమలవుతున్న రిజర్వేషన్లను తొల గించారని తీవ్రంగా ఖండించారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో ముస్లింలతో పాటు ఎస్సీ, ,ఎస్టీ, బీసీ వర్గా లు తీవ్ర అన్యాయానికి గురవు తున్నాయని మండి పడ్డారు. ముస్లింలకు అమలవుతున్న నాలుగు శాతం రిజర్వేషన్లను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మేల్కొవాలని సూచించారు. రా జ్యాంగానికి విరుద్ధంగా కొనసాగిస్తున్న పాలకులకు ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆయన వెంబడి జిల్లా కోశాధికారి ఎల్కురు అనిల్ కుమార్, గట్టు మండల అధ్యక్షుడు వాసు,ఆకేపోగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

పల్లెపల్లేకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ

- బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు



ధరూర్ : మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దరూర్ మండల బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు చేతుల మీదుగా పల్లెపల్లేకు ఓబీసీ-ఇంటింటికీ బీజేపీ కార్యక్రమని ప్రారంభించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిలుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి, అతిథిలుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ గద్వాల అసెంబ్లీ కన్వీనర్ టపాల రామాంజనేయులు పాల్గొన్నారు. అనంతరం పల్లెపల్లేకె ఓబీసీ- ఇంటింటికీ బీజేపీ కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బీసీలకు చేకూర్చిన ప్రయోజనాలు ప్రజలకు వివరించేందుకు ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఏప్రిల్-6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నుంచి ఏప్రిల్-14 అంబేద్కర్ జయంతి వరకు పల్లెపల్లేకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం చేపట్టటం జరిగిందని అన్నారు. మొదటిసారి కేంద్ర మంత్రి వర్గంలో 27 మంది ఓబీసీలకు మోదీ స్థానం కల్పించారని, వీరిలో ఐదుగురు కేబినెట్ ర్యాంక్‌లో ఉన్నారని పేర్కొన్నారు. దేశానికి ఒక బీసీ నాయ కుడిని ప్రధానిగా చేసింది, రాష్ట్రంలో బీసీలకు సముచిత నాయకత్వం ఇచ్చింది బీజేపీయేనన్నారు. తెలంగాణలో బీసీల ఆశలు, ఆశయాలు, రాజ్యాధికారం, ఆత్మగౌరని కాపాడలన్న అది డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దరూర్ మండల అధ్యక్షుడు రాజేష్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవదాస్ నాయుడు, అనిల్, సామాజిక న్యాయ వారోత్సవా కమిటీ మెంబర్ తుమ్మల నర్సింహులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టన్న, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రెటరీ దబ్బులేటి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.